# ఫౌల్



"ఫౌల్" గ్రౌండంతా పెద్ద కేకలు మోగిపోయినయ్.

చిన్నా, పెద్దా, ముసలీ ముతకా అందరూ ఏకమయిపోయి ముక్తకంఠంతో అరుస్తున్నారు.

"ఫౌల్!"

ఆటగాళ్లు ఖంగారుపడిపోయారు. రిఫరీ బెదరిపోయాడు. అయినా ఆట ఆగలేదు.

జనం మరింత రెచ్చిపోయారు.

"ఫౌల్—రిఫరీ! ఆ పదకొండో నంబరుని బయటకు లాగెయ్ " కోపం నిండిన కేకలు.

విజిల్స్—అరుపులు.

రిఫరీ ఖంగారుగా చూస్తున్నాడు, జనం వంక.

జనమంతా చేతు లూపుతూ అరుస్తున్నారు. పైకి ఎగురుతున్నారు. లోపలకు దూకేట్లుకూడా కనిపిస్తున్నారు.

"ఒరే—రిఫరీ—నీకే చెప్పేది "

కాగితపు బాణాలు, చిల్లిపెంకులు ఎగిరి వస్తున్నాయ్ ఆటస్థలంలోకి.

రిఫరీకి యేమి చేయడానికి తోచటంలేదు.

తనూ చూశాడు. పదకొండో నంబరు ఫౌలాడాడు. కానీ ఆరోజు ఫుట్‌బాల్ మాచ్ ఫైనల్స్ కావడంవల్ల మొదట్నుంచి ఇరుపక్షాల వారూ ఫౌల్స్ చేస్తూనే వున్నారు. అన్నిటినీ పట్టించుకొంటూ కూర్చుంటే ఆట ఎంతమాత్రం సాగదు. ఆ విషయం తెలిసే చిన్న చిన్న తప్పుల్ని క్షమించేస్తున్నాడు తను. కాని మరి ఈ జనం హఠాత్తుగా కొంత మంది జనం లేచి గ్రౌండ్ లోపలకు చొచ్చుకు వచ్చేయసాగారు.

రిఫరీకి పైప్రాణాలు పైనే పోయాయ్.

ఆ దండయాత్ర తన మీదకే—

తను ఇప్పుడు తప్పించుకొని పారిపోతే వాళ్ళందరి చేతుల్లోనూ శవమయిపోవాల్సిందే-

గట్టిగా లాంగ్ విజిల్ వేశాడు రిఫరీ—

ఆట ఆగిపోయింది.

గొఱ్ఱంశెట్టి సాయి

జనం. గ్రౌండంతా జనం. భూలోకంలోని జనమంతా అక్కడే ఉన్నట్లు కనబడుతోంది ఆ సందోహం. అన్ని వేపుల్నుంచీ అన్ని వేపులకూ కేకలు వేస్తూ భయం గొలిపేలా పరిగెత్తుతున్నారు రిఫరీ వేపు.

రిఫరీ తను కూడా వేగంగానే గేటు వేపు పరుగెత్తి బయట మార్కెట్లో నడుస్తోన్న జనంలో కలిసిపోయాడు.

ఆ ఊరివాళ్ళ సంగతి తనకు బాగా తెలుసు. ఇలాగే ఫౌల్స్ ఎలా చేశారని నలుగురు రిఫరీలను చితకతన్నారు. అయిదోవాడి మొఖం గుర్తుపట్టకుండా చేశారు. అందుకే తను వెంటనే అక్కడినుంచి పరుగెత్తేశేడు. ఫుట్‌బాల్ గ్రౌండ్‌లోని జనం క్రమంగా ఆ రోడ్డంతా నిండిపోతున్నారు. ఏ క్షణంలో నయినా ఎవ్వరయినా తనని గుర్తుపట్టేయవచ్చు. రిఫరీ రోడ్డు ప్రక్కనే వున్న మునిసిపల్ పార్కు వేపు చూశాడు. లోపలేదో సభ జరుగుతోంది. తను ఆ సభలోకెళ్ళి నిల్చుంటే ఈ గొడవనుంచీ తప్పించుకోవచ్చు. పార్కులోకి వేగంగా పరుగెత్తి నిలబడ్డాడు రిఫరీ——

మరుక్షణం ఆ జనప్రవాహమంతా కూడా పార్కువేపు తిరిగింది.

అక్కడ మైకులో ఎవరిదో ఉపన్యాసం వినపడుతోంది.

"సోదరులారా! విశాల ఆంధ్రప్రదేశ్‌లోనే మనకు భవిష్యత్తుంది. తెలుగు వారందరూ అయికమత్యంగా వుంటేనే ఎన్నో ప్రయోజనాలు సాధించవచ్చు ."

రిఫరీ ఆ ఉపన్యాసం ఇస్తోన్న పెద్దమనిషిని జాగ్రత్తగా చూశేడు. అతను ఆ వూరి ప్రజాప్రతినిధి. ప్రజలకు సేవచేయడానికయి అవతరించిన భగవత్ స్వరూపుడు. ప్రత్యేక రాష్ట్రంకోసం నిరాహార దీక్షలుచేసి ఉద్యమాలు నడిపిన మహానుభావుడు. ఇప్పుడు శికార్డు మార్చేసి తెలుగువారి అయికమత్యాన్ని ప్రబోధిస్తున్నాడు. ఆంధ్రదేశం ఒకటిగా వుంటేనే భవిష్యత్తుంటుందంటున్నాడు.

ఆ ఉపన్యాసం శ్రద్ధంగా వింటున్న జనం వేపు చూశాడు రిఫరీ. వాళ్ళన్జూస్తే అతనికి కోపం వచ్చింది. తిక్కరేగింది. రప్పున జనంవేపు తిరిగాడు.

"ఒరే నాయనార్లా, పిచ్చి ప్రజల్లారా! సరదాకాడుకొనే ఫుట్‌బాల్ మాచ్‌లో తప్పుల్ని సహించలేని మీరు ఇక్కడ ఇంతమంది ఎదుట ఆ ప్రజాప్రతినిధి చేస్తోన్న ఫౌల్‌ని ఎలా సహిస్తున్నారు? ప్రత్యేక రాష్ట్రం కావాలనీ, తెలుగుదేశం రెండుగా చీలాలనీ-అప్పుడే తెలుగువారికి భవిష్యత్తు వుంటుందనీ ఉద్యమాలు నిర్వహించి, మీలో వందలాది మందిని పోలీసు కాల్పులకు గురిచేసి, కొన్ని కుటుంబాలనే సర్వనాశనం చేసిన ఆ దగాకోరుని మీరు ఇంకా ఎందుకు ఉపేక్షిస్తున్నారు? వాడు చేసే దారుణాలను, ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడే కిరాతకాలను మీరింకా గుర్తించలేదా? గుర్తిస్తే మరివాడు చేస్తోన్న కిరాతకాలకు 'ఫౌల్' అని అరవరేం? వాడిని బయటకులాగి తన్నరేం? మరోసారి స్టేజి ఎక్కొద్దని బుద్ధి చెప్పరేం? వాడలా రంగులుమార్చి తిరుగుతోంటే సహిస్తారేం? వాణ్ణే మళ్ళీ మళ్ళీ ఎలక్షన్లో ఎన్నుకొంటారేం?

ఇక్కడ మీ నిశిత పరిశీలన ఏమయింది? కోపతాపా లేమయినాయ్? మీ ఉద్రేకం ఏమైపోయింది? . ."

ఆ ప్రాంతం ఓ క్షణం నిశ్శబ్దం అయిపోయింది. అంతా తెల్లబోయి చూశారతని వేపు.

"వాడే రిఫరీ-పట్టుకోండి..."అరచారెవరో. మరుక్షణం ఆ ప్రాంతమంతా గగ్గోలయిపోయింది. జనమంతా ఒకరిమీద ఒకరు పడి రిఫరీ వేపుకి దూకారు.

రిఫరీకి స్పృహ వచ్చింది.

ఉద్రేకంలో, కోపంలో - తను మర్చిపోయి మళ్ళీ జనానికి దొరికిపోయేడు. వెంటనే నేల మీదకి జరిగిపోయి కాళ్ళ సందునుంచీ దూరి జనంలోనుంచి బయటికొచ్చి పరుగెత్తసాగేడు.

"అడుగో . బయటకు పారిపోతున్నాడు."

అరచారెవరో, మరుక్షణంలో అక్కడి జనమంతా గట్టిగా కేకలు పెట్టుకొంటూ అతని వెంబడిపడ్డారు. రిఫరీ కాలిబలంకొద్దీ పరుగెత్తి ఆ పక్కనేవున్న సినిమా థియేటర్ ముందు గుంపుల్లో కలసిపోయాడు. కొత్త సినిమా కావటంవల్ల చాలా రద్దీగా వుందక్కడ. మరికొద్ది క్షణాల్లో పార్కులో జనమంతా వచ్చి నిండిపోయారక్కడ. అందరి కళ్ళూ రిఫరీకోసమే గాలిస్తున్నాయ్. ఆ జనాన్నిచూసి సినిమా హాలువాడు తెగ ఆనందపడి అన్ని క్లాసులకూ నాలుగు టిక్కెట్లకంటె ఎక్కువ అమ్మద్దని బుకింగ్ క్లర్కుకి ఆర్డర్స్ జారీచేసి మిగతా టికెట్లన్నీ బ్లాకువాళ్ళతో అమ్మించడం మొదలు పెట్టాడు.

ఎవరికండీ—తొంభై పైసల టికెట్—రెండ్రూపాయలు.

ఆ—ఎవరికండీ—రూపాయిన్నర టిక్కెట్టు రెండున్నర.

రెండున్నర టికెట్—నాలుగు.

మూడూముప్ఫై టికెట్—ఆర్రూపాయలు.

రిఫరీకి వళ్ళు మండిపోయింది. ఇప్పుడే కాదు. తనెప్పుడొచ్చినా ఈ హాలులో ఇంతే!

"ఇక్కడ టికెట్లన్నీ బ్లాకులోనే అమ్ముతారు. బుకింగ్ విండోలో అమ్మరు. మరి ఫుట్‌బాల్ మాచ్‌లో ఆ చిన్న తప్పుని వప్పుకోలేని మీరు ఈ టిక్కెట్ల 'ఫౌల్'ని ఎలా వప్పుకొంటున్నారు. 'ఫౌల్' అని అరవకుండా ఎందు కూరుకొంటున్నారు? కేక లెందుకు వేయటం లేదు? ఆ బ్లాక్ చేసే వాడిమీద, వాడిని పోషిస్తున్న సినిమాహాలు వాడిమీదా, వారిని ప్రోత్సాహిస్తున్న పోలీసులమీదా రాళ్ళూ చిల్లి పెంకులూ ఎందుకు విసరటం లేదు? ఫుట్‌బాల్ మాచ్‌లో 'ఫౌల్' అయితే దాని మూలాన నష్టం జరిగేది ఆ ఇరుపక్షాల్లో ఒకరికే. అయినాగాని మీరు అది మీ కే జరిగిందన్నంత కోపంతో ప్రతీకారం తీర్చుకోవా లనుకొన్నారు. మరిక్కడ, ఈ సినిమా హాలుముందు అన్యాయం మీకే జరుగుతోంది.


## శ్రీ బాలాజీ వైద్యశాల



సెక్సుస్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడి గుడివద్ద; ఫోన్: 551, తెనాలి (ఎ. పి.)


బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

### దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయినిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది) స్వప్నులు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, హెర్నియా (గిలక), పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. ఉబ్బసం, క్షయ, ఆయాసం దగ్గులకు ఉచిత వైద్యం -రండి.

వరిబీజము (బుడ్డ), హెర్నియా, మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండా బాగుచేయబడును. స్వయంగా వచ్చి సంప్రదించవలెను.

బ్రాంచీలు:-తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరవబడును.



మిమ్మల్ని దోచుకోడానికే ఆ బ్లాకువాళ్ళు ప్రయత్నిస్తున్నారు.

అయినాగాని మీరు కిక్కురు మనడంలేదు. టికెట్లు దొరికిందే చాలని సంతోషిస్తున్నారు. ఇలా రెండు విధాల ప్రవర్తించడానికి మీలో రక్త మాంసాలు లేవూ? మీకు సిగ్గూ శరమూ లేవూ?"

కోపంగా అరచాడు రిఫరీ.

మరుక్షణంలో ఆ ప్రాంతమంతా గగ్గోలయి పోయింది. అంతా మళ్ళీ రిఫరీ వేపుకి పరుగెత్త సాగేరు. రిఫరీ త్వరగా అక్కడినుంచి బయటపడి కొద్దిదూరంలో మెయిన్ రోడ్డు మీద కొచ్చేశాడు.

ఆ రోడ్డు పూర్తిగా మూసివేయ బడివుంది అవతలి వేపు సిమెంటు రోడ్డు వేస్తుండడం చేత అంతా కూలీలతో నిండిపోయివుంది. కంట్రాక్టరు కార్లోకూచుని ఇసుకని సిమెంట్‌లా కనిపింప జేయడానికి తంటాలు పడుతున్నాడు.

రిఫరీ అక్కడ ఆగిపోయేడు. జనం కేకలు వేసుకొంటూ అతనిమీద పడ్డేరు.


"కొట్టండి నాయాల్ని. ఫౌల్ జరుగుతే చూస్తూ ఊరుకొన్నాడు. రాస్కెల్..."

"ఆగండి." అరచాడు రిఫరీ.

అంతా నిశ్శబ్దమయిపోయింది.

"నిజమే, నేను ఫుట్‌బాల్ ఆటలో ఫౌల్‌ని సహించాను. చూసీ చూడనట్లు ఊరుకొన్నాను. కానీ మీరేం చేస్తున్నారు. అంతకంటె పెద్ద ఫౌల్స్‌నే చూసీచూడనట్లు ఊరుకొంటున్నారు. అంతకంటె పెద్ద అన్యాయాలనే సహించేస్తున్నారు. ఆ అన్యాయం జరుగుతోంది మీకే అయినా మీక్కాదన్నట్లు నటించి వెళ్ళిపోతున్నారు. ఆ మీటింగ్‌లో జరిగిన ఫౌల్ మీకు తెలీదూ? సినిమా హాల్‌ముందు జరుగుతున్న అన్యాయం మీక్కాదూ? ఈ కంట్రాక్టరు వేస్తున్న రోడ్డు ఖర్చుమీది కాదూ? ఇసుకనే సిమెంట్ అంటూంటే మీరు చూసీ చూడనట్లు ఊరుకోడం లేదూ? రేషన్ షాపులోనుంచి బ్లాక్ మార్కెట్టుకి రెక్కలు కట్టుకొని ఎగిరి

## (వి)చిత్ర విజ్ఞానం



ఇరవైయవ శతాబ్దాన్ని కంప్యూటర్ యుగం అని చెప్పవచ్చు. కంప్యూటర్ల చేత అన్ని పనులూ చేయిస్తున్నారు మన శాస్త్రజ్ఞులు. ఈమధ్య కంప్యూటరు కళ అంటూ ఒకటి ప్రారంభమైంది. కంప్యూటర్లచేత బొమ్మలు గీయిస్తున్నారు. ఈ బొమ్మలో కనబడే పిల్లులూ కుక్కలూ కార్లూ మేడలూ కంప్యూటర్లు గీసినవే!!

పోతున్న పంచదార మీ 'కోటా' కాదూ? తెలుగు దేశంలో తెలుగు వారంతా ఒకటి కాదనేందుకు నిష్పత్తుల నిదర్శనం కనిపించటం లేదూ? ఈ అన్యాయం జరుగుతోంది నీ క్కాదూ? ఈ నిష్పత్తుల నేర్పరచిన పెద్ద మనుషులు, ప్రజానాయకులు ఇప్పుడు అదేమీ ఎరగనట్లు "మా తెలుగు తల్లికి మల్లెపూదండ" అని పాటలు పాడటం వినిపించటం లేదూ? ఇది అసమంజసంగా మీకనిపించటంలేదూ? ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజీల్లోనూ, రిజిస్ట్రేషన్ చేసే ఆఫీసుల్లోనూ, మున్సిపల్ ఆఫీసుల్లోనూ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పేరుకు పోయి, కుళ్ళిపోతున్న అవినీతి, లంచ గొండి తనం మీరు చవిచూడలేదూ? ఆ అక్రమాలకు గురయిపోతుంది మీరు కాదూ? డైరీఫారం పాలల్లోనే నీళ్ళు కలవడం మీకు తెలీదూ? సూపర్ బజార్ తూకాల్లోనే మోసం గురించిన వార్తలు మీరు పేపర్లో చదవలేదూ? మీరు తినే ఆహారంలో కల్తీ జరుగుతుంటే సహించటం లేదూ? నాలుగుద్యోగాలున్నాయని ప్రకటనలు వేసి అయిదు రూపాయలు అప్లికేషన్ ఫారానికి, పాతిక రూపాయలు ఎంట్రెన్స్ ఫీజులనీ వసూలుచేసి కోట్ల రూపాయలు నిధులు సమ కూర్చుకొంటున్న బాంకులూ, ఇతర సంస్థలూ మీకు తెలీదూ?

ఈ దారుణాలకి ఆహుతి అవుతుంది మీరు కాదూ? జాతీయం చేయబడినా బాంకుల్లో జరుగుతున్న ఫౌల్స్ మీరు గమనించలేదూ? హెరిడిటరీ ఉద్యోగాల గారడీ మీరు చూళ్ళేదూ? డిపాజిట్ల పేరిట హౌసింగ్ బోర్డులూ, హుడాలూ, కోపరేటివ్ సంస్థలూ పోగు జేసు కొనే ధనరాసులు మీవికావూ? దానిమీద వారు సంపాదించుకొనే వడ్డీ మీదికాదూ? ఆ ఫౌల్స్ జరుగుతుంది మీకేగా మరి అక్కడ ఫౌల్ అని కేకలు వేయరేం? రాళ్ళు, కర్రలూ తీసు కొని వెంబడి పడరేం? మీకు దొరికింది ఏమీ చేయలేని రిఫరీయేనా?"

జనం ఇంక సహించ లేకపోయారు.

"వీడి స్పీచి వింటూంటే తెల్లారిపోతుంది. తన్నండి"

అరచా రెవరో.

మరుక్షణంలో అంతా రిఫరీ మీద విరుచుకు పడిపోయారు.

రిఫరీ గట్టిగా శక్తికొద్దీ అరచాడు.

"ఇది అన్యాయం ఫౌల్"

ఫౌల్..

ఫౌల్ □